# శ్రీ మద్రామాయణం




శ్రీమద్రామాయణం -- సుప్రసిద్ధ వాగ్గేయకారుల సంకీర్తనలమాలిక

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹

శ్రీసీతాలక్ష్మణ భరతశత్రుఘ్న హనుమస్సమేత శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః

🌻🌺🌻🌺🌻🌺🌻🌺🌻🌺🌻🌺🌻

శ్రీగురుదేవులు బహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మగారు కన్నులకు కట్టినట్లుగా దివ్య ప్రేమను రంగరించి అద్వితీయమైన ఆదికవియైన శ్రీవాల్మీకి మహర్షి విరచిత సుందర శ్రీమద్రామాయణాన్ని అలవోకగా, అత్యంత సరళంగా ఆచారవర్యులొసగిన సంకీర్తనలను

ఉటంకిస్తూ అమృతరసధారను మనందరం పారవశ్యంతో పానము చేసి మమేకమవ్వాలన్న పరితపనతో, కారుణ్యంతో మనకందరికి అనుగ్రహించారు.

శ్రీగురుదేవులు బహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మగారు రసరమ్యంగా ప్రవచించిన
శ్రీమద్రామాయణప్రవచనామృతంలో
జాలువారిన పరమభాగవతోత్తములు, వాగ్గేయకారులైన శ్రీత్యాగరాజస్వామివారు,
శ్రీ అన్నమాచార్యులవారు, శ్రీరామదాసగార్లు నుడివిన సంకీర్తనలను నెమరువేసుకొని
తరిద్దాం.

నాదోపాసకులైన మహనీయులు,
వాగ్గేయకారులైన వీరు భగవంతుని అనుగ్రహానికి పాత్రులై ఎన్నెన్నో భక్తిమీర సంకీర్తనలను భగవతాదాత్మ్యంలో రచించి కరుణతో మనందరి జీవితాలను ధన్యం చేయిస్తున్నారు. మనం కూడ అట్టి పరమైక భగవంతుని భక్తి, ప్రేమలతో శ్రీరామాయణంలోని ప్రతి సన్నివేశాన్ని హృదయంలో అనుభూతి చెందించుకుంటె శ్రీరామానుభవం జన్మను చరితార్థము చేస్తుంది.

🌻🙏🌻🙏🌻🙏🌻🙏🌻🙏🌻🙏🌻

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵1

🙏**శ్రీమద్రామాయణం**🙏 **(CD- 1.1)**

సృష్టి, స్థితి, లయాలు మూడింటిని నిర్వహించే పరమాత్మ, పరిపూర్ణ మానవుడుగా
ముప్పైరెండు శుభ లక్షణాలతో భూమి పైకి స్వయాన దిగి వచ్చిన

నారాయణుడే  శ్రీరామచంద్రమూర్తి. నిరంతర  భగవంతుని చింతనే ఉపాసన. యిలాంటి శ్రద్ధాపూర్వక ఉపాసనచే మన జన్మను పరిపూర్ణం గావించుటకు పరమభాగవతోత్తములు, నాదోపాసకులైన ఆచార్యులు  శ్రీత్యాగరాజస్వామివారు తాదాత్మ్యస్థితిలో శ్రీరామచంద్రమూర్తిని  పలువిధములుగా కీర్తిస్తున్నారు. యిన్ని అమోఘమైన  లక్షణాలతో మూర్తీభవించిన శ్రీరామచంద్రమూర్తిని సేవించి తరించుదాం, ప్రదక్షిణ మొనరింతము రారండి అంటూ ఎలుగెత్తి పారవశ్యంతో కీర్తిస్తూ మన అందరిలో శ్రీరామ భక్తిని మేల్కొలుపుతున్నారు!

🙏శ్రీ మద్రామాయణం🙏(CD 1.1)

🌹Time:1.12.04🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Suddha Saveri

ప. *లక్షణములు-గల రామునికి*

*ప్రదక్షిణమొనరింతుము రారే*

అ. కుక్షిని బ్రహ్మాండంబులున్నవట

విచక్షుణుడట దీక్షా గురుడట శుభ (ల)

చ. లక్షణ లక్ష్యము-గల శ్రుతులకు ప్రత్యక్షంబౌనట

శిక్ష-పడి సభను మెప్పించు భక్త రక్షకుండౌనట

*అక్షరస్థులైన భజన పరులకే అంతరంగుడౌనట*

సాక్షియై వెలయు త్యాగరాజ పక్షకుడౌనట *ముప్పది రెండు*లక్షణములు-గల రామునికి*
*ప్రదక్షిణమొనరింతుము రారే*

https://youtu.be/jnqslg5I_LQ

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵 2

**🙏శ్రీ మద్రామాయణం🙏(CD 1.2)**

శ్రీరామచంద్రమూర్తి మామూలు మానవుడుకాడు,
అప్రాకృతాదివ్యమంగళవిగ్రహం. ధర్మబద్ధమైన చరిత్రతో ఋషి వలె, రాజు వలె సంచరించిన అవతారము - శ్రీరామవతారము. శ్రీరామావతారములో మూడు ప్రధానాంశాలున్నాయి.

1. రామనామాన్ని స్మరించడం

2. శ్రీరాముడి రూపాన్ని ధ్యానించడం

3. శ్రీరామచరిత్రను మననం చేయడం ద్వారా మన జీవితాన్ని దివ్యంగా మలుచుకోవచ్చని శ్రీత్యాగరాజస్వామివారు ఈ సంకీర్తన ద్వారా బ్రహ్మరుద్రాదులు సహితం ధ్యానించే రూపమైన శ్రీరామచంద్రునకు మ్రొక్కెదమని శ్రీరామచంద్రుడ్ని కీర్తిస్తున్నారు.

🙏**శ్రీ మద్రామాయణం**🙏**(CD 1.2)**

🌹Time:1.31.43🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Deva Manohari

ఎవరికై అవతారమెత్తితివో

ఇపుడైన తెలుపవయ్య రామయ్య

అ. అవనికి రమ్మని పిలిచిన మహరాజెవడో

వానికి మ్రొక్కెద రామ (ఎ)

*వేద వర్ణనీయమౌ నామముతో*

*విధి రుద్రులకు మేల్మియగు రూపముతో*

*మోద సదనమగు పటు చరితముతో*

*ముని రాజ వేషియో* త్యాగరాజ నుత (ఎ)

https://youtu.be/PL2AWPp4Bt0

🎵🎵🎵🎵🎵🎵🎵🎵 3

**🙏శ్రీ మద్రామాయణం🙏(CD 1.2)**

భగవంతునికి పేరు పెట్టాలంటే ఋషి పెట్టాలి. ఋషికి ధ్యానంలో భగవంతుడు తన అవతారాములో వున్న సర్వలక్షణాలకు తగ్గ పేరును స్ఫురింపజేస్తాడు. స్ఫురించిన శబ్దాన్ని చెప్పేవారె ఋషి. భగవంతుడు తగిన పేరుని ఋషి ద్వారా పెట్టించుకున్నాడు. మనం రామనామాన్ని స్మరించుకుంటూ, మహిమాన్వితమైన తరించే రామతారకమైన పేరు నిచ్చినందులకు మహర్షికి మనం నమస్కరించుకుందా మని శ్రీత్యాగరాజస్వామివారు ఈ సంకీర్తన ద్వారా తెలియజేస్తున్నారు.

🙏**శ్రీ మద్రామాయణం**🙏**(CD 1.2)**

🌹Time:1.33.16🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Kharahara Priya

*పేరిడి నిను పెంచిన వారెవరే*

*వారిని జూపవే శ్రీ రామయ్య*

*సార సారతర తారక నామమును* (పే)

*సర్వ మతములకు సమ్మతమైన* (పే)

*ఘోర పాతకముల కొప్పునయణచు* (పే)

*త్యాగరాజు సదా బాగుగ భజియించు* (పే)

Peridi Ninnu Penchina Varevare Dr. M. Balamuralikrishna - Carnatic Music Vocals | Instrumental

View more at: http://www.hungama.com/song/peridi-ninnu-penchina-varevare/2099443/

🎵🎵🎵🎵🎵🎵🎵🎵 4

🙏**శ్రీ మద్రామాయణం**🙏 **(CD 1.2)**

రమ్యమైన రామనామ స్మరణలో రమించుదాం. అందరిలో నున్న అంతర్యామిపైన మిమ్ము స్మరించడం బహుజన్మల సుకృతము రఘువరా అని శ్రీత్యాగరాజస్వామివారు ఈ సంకీర్తన ద్వారా రఘురాముని కీర్తిస్తున్నారు.

🙏శ్రీ మద్రామాయణం🙏(CD 1.2)

🌹Time: 1.37.21🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Suposhini

రమించువారెవరురా

రఘూత్తమా నిను వినా

అ. శమాది షడ్గుణ గణా

సకల భువన జనులలో (రమి)

చ. రామయనే సు-మర్మము

రమయనే శర్మము

లసదమర వరులకబ్బెనో

త్యాగరాజ సన్నుత (రమి)

https://youtu.be/uOxT8gxAUew

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵5

🙏**శ్రీ మద్రామాయణం**🙏**(CD 1.2)**

"సాధూనాం పుణ్య దర్శనమన్నట్లు", నిరంతరం శ్రీరామభక్తిలో ఓలలాడే సత్పురుషుని సందర్శనం మాత్రము చేతనే బ్రహ్మానందానుభవమును ప్రసాదిస్తుంది. ఎవరయితే అటువంటి మహనీయుడిని శ్రద్ధాపూర్వకముగా నమస్కరించి, సేవిస్తారో అట్టి మనుజుడి  జన్మ ధన్యమౌనని  శ్రీత్యాగరాజస్వామివారు
ఈ సంకీర్తన ద్వారా కీర్తిస్తున్నారు.

🙏శ్రీ మద్రామాయణం🙏(CD 1.2)

🌹Time:1.37.56🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Suddha Bangala

రామ భక్తి సామ్రాజ్యమే

మానవులకబ్బెనో మనసా

*ఆ మానవుల సందర్శన-*

*మత్యంత బ్రహ్మానందమే*(రా)

చ. ఈలాగని వివరింప లేను

చాల స్వానుభవ వేద్యమే

లీలా సృష్ట జగత్త్రయమనే

కోలాహల త్యాగరాజ నుతుడగు (రా)

https://youtu.be/04EDQbTMDIE

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵6

🙏**శ్రీ మద్రామాయణం**🙏**(CD 1.2)**

మురికైన అద్దంలో మన ముఖము ప్రస్ఫుటంగా ఎలా కనుగొనజాలమో అలానె అపరిశుద్ధహృదయులకు శ్రీరామనామ మహిమ,రుచి ఎలా తెలియునని శ్రీత్యాగరాజస్వామివారు భావగర్భితంగా ఈ సంకీర్తన ద్వారా తెలియజేస్తున్నారు. హృదయపరిశుద్ధత ద్వారానే భగవంతుని ప్రేమను రుచిచూడగలమని వారు ఈ సంకీర్తన ద్వారా నొక్కి వక్కాణిస్తున్నారు.

🙏**శ్రీ మద్రామాయణం**🙏**(CD 1.2)**

🌹Time:1.38.13🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Kharahara Priya

*రామా నీయెడ ప్రేమ రహితులకు*

*నామ రుచి తెలుసునా ఓ సీతా*(రా)

కామిని వేష ధారికి సాధ్వీ నడత-

లేమైన తెలుసునా ఆ రీతి సీతా (రా)

తన సౌఖ్యము తానెరుగకనొరులకు

తగు బోధన సుఖమా

ఘనమగు పులి గో రూపమైతే త్యాగ-

రాజ నుత శిశువుకు పాలు కల్గునా (రా)

https://youtu.be/Yjm7F_FKfJM

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵7

🙏**శ్రీ మద్రామాయణం**🙏**(CD 1.2)**

సర్వ జీవులలో ఆనందస్వరూపుడైన ఆత్మయే శ్రీ రాముడు. సచ్చిదానంద స్వరూపమే రామ. సచ్చిదానందతత్వం ఆనందాన్ని పంచడానికే భూమి మీదకి దిగి వచ్చింది. రామ అనుకుంటె సహజంగా మూలాధారం నుండి కుండలిని జాగృతి అవుతుంది. శ్రీరాముడనగా జగదానంద కారకుడని శ్రీత్యాగరాజస్వామివారు తన ఉపాసన ద్వారా కారుణ్యంతో మనకు ఈ సంకీర్తన ద్వారా తెలియజేస్తున్నారు.

🙏**శ్రీ మద్రామాయణం**🙏**(CD 1.2)**

🌹Time:1.39.29🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Nata

*జగదానంద కారక*

జయ జానకీ ప్రాణ నాయక

అ. గగనాధిప సత్కులజ రాజ రాజేశ్వర

సు-గుణాకర సుర సేవ్య భవ్య దాయక

సదా సకల (జ)

చ1.అమర తారక నిచయ కుముద హిత

పరిపూర్ణానఘ సుర సుర భూజ

దధి పయోధి వాస హరణ

సుందర-తర వదన సుధా-మయ వచో-

బృంద గోవింద సానంద

మా-వరాజరాప్త శుభ కరానేక (జ)

చ2. నిగమ నీరజామృతజ

పోషకానిమిష వైరి వారిద సమీరణ

ఖగ తురంగ సత్కవి హృదాలయాగణిత

వానరాధిప నతాంఘ్రి యుగ (జ)

చ3. ఇంద్ర నీల మణి సన్నిభాపఘన

చంద్ర సూర్య నయనాప్రమేయ

వాగీంద్ర జనక సకలేశ శుభ్ర

నాగేంద్ర శయన శమన వైరి సన్నుత (జ)

చ4. పాద విజిత మౌని శాప సవ

పరిపాల వర మంత్ర గ్రహణ లోల

పరమ శాంత చిత్త జనకజాధిప

సరోజ భవ వరదాఖిల (జ)

చ5. సృష్టి స్థిత్యంత-కారకామిత

కామిత ఫలదాసమాన గాత్ర

శచీ పతి నుతాబ్ధి మద హరానురాగ

రాగ రాజిత కథా సార హిత (జ)

చ6. సజ్జన మానసాబ్ధి సుధా-కర

కుసుమ విమాన సురసా రిపు కరాబ్జ

లాలిత చరణావ-గుణాసుర గణ

మద హరణ సనాతనాజ నుత (జ)

చ7. ఓంకార పంజర కీర పుర

హర సరోజ భవ కేశవాది

రూప వాసవ రిపు జనకాంతక కలా-

ధర కలా ధరాప్త ఘృణా-కర

శరణాగత జన పాలన సు-మనో-

రమణ నిర్వికార నిగమ సారతర (జ)

చ8. కర ధృత శర జాలాసుర

మదాపహరణావనీ సుర సురావన

కవీన బిలజ మౌని కృత చరిత్ర

సన్నుత శ్రీ త్యాగరాజ నుత (జ)

చ9. పురాణ పురుష నృ-వరాత్మజాశ్రిత

పరాధీన ఖర విరాధ రావణ

వి-రావణానఘ పరాశర మనో-

హరావికృత త్యాగరాజ సన్నుత (జ)

చ10. అగణిత గుణ కనక చేల

సాల విదళనారుణాభ సమాన

చరణాపార మహిమాద్భుత సు-కవి జన

హృత్సదన సుర ముని గణ విహిత

కలశ నీర నిధిజా రమణ పాప గజ

నృ-సింహ వర త్యాగరాజాది నుత (జ)

https://youtu.be/zpDr1mBR-4o

🎵🎵🎵🎵🎵🎵🎵8

🙏**శ్రీ మద్రామాయణం**🙏**(CD 2.1)**

శ్రీరాముడిపాదము ఆశ్రమంలో పెట్టగానే, శాపము కారణంగా అదృశ్యంగా తపస్సు చేసుకుంటున్న అహల్య, మాములు స్త్రీరూపంగా మారింది. శ్రీరామపాద ప్రభావానికి ఆశ్రమం పవిత్రమై, ఆమెకు తక్షణమే శాపవిమోచనయైనది.

శ్రీరామచంద్రమూర్తి మనకున్న ఎన్ని శాపాలనైనా, పాపాలనైనా తొలగించగల పవిత్రమూర్తి అనే భక్తిభావాన్ని శ్రీత్యాగరాజస్వామివారు ఈ సంకీర్తన ద్వారా శ్రీరామచంద్రమూర్తి యొక్క కృపను కలిగించమని వేడుకుంటున్నారు.

🙏శ్రీ మద్రామాయణం🙏(CD 2.1)

🌹Time 1.22.10🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Amrita Vaahini

*శ్రీ రామ పాదమా నీ కృప చాలునే* *చిత్తానికి రావే*

వారిజ భవ సనక సనందన

వాసవాది నారదులెల్ల పూజించే (శ్రీ)

దారిని శిలయై తాపము తాళక

వారము కన్నీరును రాల్చగ

*శూర అహల్యను జూచి బ్రోచితివి*

ఆ రీతి ధన్యు సేయవే త్యాగరాజ గేయమా (శ్రీ)

https://youtu.be/mivvVH217VI

🎵🎵🎵🎵🎵🎵🎵9

🙏శ్రీమద్రామాయణం🙏(CD 2-2)

వినయంతో విశ్వామిత్రుని వెంట వెడలిన శ్రీరాముని అందమైన ముంగిరులను నే నెన్నడు చూడగలనో అనే ఆశను, తపనను శ్రీత్యాగరాజస్వామివారు వెలిబుచ్చుచున్నారు. కౌశికుడేమి తపస్సు చేసెనో అని విశ్వామిత్రుడిగా తాను మారిపోయి శ్రీత్యాగరాజస్వామివారు ఆనందాన్ని పొంది, ఈ సంకీర్తన ద్వారా శ్రీరాముడి అంగాంగ దర్శనం కొరకు పరితపిస్తూ స్వామివారిని వేడుకుంటున్నారు. విశ్వామిత్రుని వెంట వెళ్లిన  శ్రీరామచంద్రమూర్తిని ధ్యానించడం ఒక అద్భుతమైన విశేషం.

🙏శ్రీమద్రామాయణం🙏(CD 2-2)

🌹Time:24.55🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Vinayamunanu - Raga Sauraashtram

*వినయమునను కౌశికుని వెంట*

*చనినాంఘ్రులను జూచునదెన్నటికో అందు*

*వెనుక రాతిని నాతి జేసిన*

*చరణములను జూచునదెన్నటికో (వి)*

చ1. ఘనమైన శివుని చాపము ద్రుంచిన

పాదమును జూచునదెన్నటికో ఆ

జనక రాజు పాల కడిగినయా

కాళ్ళను జూచునదెన్నటికో (వి)

చ2. చనువున సీతను బొట్టు కట్టిన

కరమును జూచునదెన్నటికో

కోపమున భృగు సుతు చాప బలమందుకొన్న

బాహువు జూచునదెన్నటికో (వి)

చ3. వనమున చని విరాధుని చంపిన

చేతులను జూచునదెన్నటికో అల్ల

ముని జనులను కని అభయమిచ్చిన

హస్తమును జూచునదెన్నటికో (వి)

చ4. తనకు తానే కాకాసురుని కాచిన

శరమును జూచునదెన్నటికో

క్షణమున బహు రథముల పొడి చేసిన-

యస్త్రమును జూచునదెన్నటికో6 (వి)

చ5. ఘన బలుడైన వాలిని చంపిన

బాణమును జూచునదెన్నటికో ఆ

వనధి మద గర్వమణచిన

సాయకమును జూచునదెన్నటికో (వి)

చ6. కని కరమున విభీషణుని జూచిన

కన్నులను జూచునదెన్నటికో

రావణుని కొట్టి పేద కపులు లేవ జూచు

దృష్టిని జూచునదెన్నటికో (వి)

చ7. వన చరాధిపుని చల్లగ జూచిన

నేత్రమును జూచునదెన్నటికో

దినమును లంక వర్ధిల్లను జూచు

లోచనమును జూచునదెన్నటికో (వి)

చ8. ఘనమైన పుష్పకమున రాజిల్లిన

సొగసును జూచునదెన్నటికో

భరతుని కని చే పట్టుకొని వచ్చిన

వేడుకను జూచునదెన్నటికో (వి)

చ9. కనక సింహాసనమున నెలకొన్న

ఠీవిని జూచునదెన్నటికో వర

మునులు రాజులు కూడి సేయు

అలంకారమును జూచునదెన్నటికో (వి)

చ10. ఆగమ వినుతుని ఆనంద కందుని

బాగ జూచునదెన్నడో పరమ

భాగవత ప్రియుని నిర్వికారుని

రాక జూచునదెన్నడో (వి)

చ11. సాగర శయనుని కరుణా జల నిధిని

వేగ జూచునదెన్నడో వర

త్యాగరాజాది దేవతలు పొగడుకొన్న

లాగు జూచునదెన్నడో (వి)

https://gaana.com/song/vinayamunanu

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵10

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD 2-2)**

శ్రీరామచంద్రమూర్తి ధనస్సును తీసేటప్పుడు కదులుతున్న ముంగురులతో ఎంత అందంగా ఉండి వుంటాడో, అది చూసిన విశ్వామిత్రుడు ఎంతటి ధన్యుడో అని విశ్వామిత్రుని భాగ్యాన్ని ఎంతగానో శ్రీత్యాగరాజస్వామివారు ఈ
సంకీర్తన ద్వారా తలచుకున్నారు.

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD 2-2)**

🌹Time:23.46🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Madhyamaavathi

అలకలు=ముంగురులు

అలకలల్లలాడగ కనియా

రాణ్ముని యెటు పొంగెనో

అ. చెలువు మీరగను

మారీచుని మదమణచే వేళ (అ)

*ముని కను సైగ తెలిసి శివ*

*ధనువును విరిచే సమయమున* త్యాగరాజ

వినుతుని మోమున రంజిల్లు(అ)

https://youtu.be/HD58szjYfxA

🎵🎵🎵🎵🎵🎵🎵🎵11

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD 2-2)**

మంగళకరమైన కల్యాణ ఘట్టాన్ని
మనస్సులో భావించి, ఆ భావనను హృదయంలో నిలుపుకుంటె మనం ధన్యులమౌతాము. శ్రీసీతారామకల్యాణం శ్రవణం చేస్తే ధన్యం. వీరిద్దరి దాంపత్యం చాలా విశేషం. పెద్దవారు పుణ్యకార్యాలు చేసే ముందు పుణ్య దంపతులను ప్రాతఃకాలంలో స్మరించేవారు. వీరి స్మరణ వల్ల కుటుంబానికి క్షేమము. శ్రీరాముని యొక్క ధర్మము లోకరక్షణ. ఆయన యొక్క అవతార ధర్మానికి, సీతమ్మతల్లి సహధర్మచారిణి.

ఇటువంటి శ్రీసీతారాములకు జయం కలగాలని శ్రీత్యాగరాజస్వామివారు మనసారా కోరుకుంటూ శ్రీరామపరివారంలోని ఒక్కొక్కరిని తలంచుకుంటూ వీరేమి తపములాచరించారే అని ఆశ్చర్యానందలతో ఈ సంకీర్తన ద్వారా శ్రీసీతారాములను కీర్తిస్తున్నారు.

**శ్రీమద్రామాయణం(CD 2-2)**

Time:24.24

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

యదుకుల కాంభోజి రాగం

ఖండచాపు తాళం

*శ్రీరామ జయరామ శృంగార రామ* *యని చింతింపరాదే ఓ మనసా*

చరణం :

తళుకు చెక్కుల ముద్దుబెట్ట కౌసల్యమును తపమేమి చేసెనో కౌసల్య

*తపమేమి చేసెనో తెలియా*

దశరథుడు శ్రీరామ రారా యని పిలువమును తపమేమి చేసెనో దశరథుడు తపమేమి చేసెనో తెలియా

తనివార పరిచర్య చేయ సౌమిత్రిమును తపమేమి చేసెనో సౌమిత్రి తపమేమి చేసెనో తెలియా

*తన వెంట చన జూచి ఉప్పొంగ కౌశికుడు తపమేమి చేసెనో కౌశికుడు తపమేమి చేసెనో తెలియా*.

తాపంబణగి రూపవతియౌట కహల్య తపమేమి చేసెనో అహల్య తపమేమి చేసెనో తెలియా.

*ధర్మాత్మ చరణంబు సోక శివచాపంబు తపమేమి చేసెనో చాపంబు*

తపమేమి చేసెనో తెలియా

తన తనయ నొసగి కనులార గన జనకుండు

తపమేమి జేసెనో జనకుండు తపమేమి జేసెనో తెలియా

దహరంబు కరగా కరము బట్ట జానకి తపమేమి చేసెనో జానకి తపమేమి చేసెనో తెలియా

త్యాగరాజాప్తాయని  పొగడ నారదమౌని తపమేమి చేసెనో ఆ మౌని తపమేమి చేసెనో తెలియా

శ్రీరామ జయరామ శృంగార  రామయని చింతింపరాదే ఓ మనసా

https://youtu.be/8NoycbB7HOY

🎵🎵🎵🎵🎵🎵🎵12

🙏శ్రీమద్రామాయణం🙏(CD 2-2)

మా జానకమ్మను శ్రీరాముడు వివాహమాడి,చెట్టాపట్టాలాడడం వల్లనే శ్రీరాముడు గొప్పవారైనారని శ్రీత్యాగరాజస్వామివారు శ్రీరాములవారిపై ఛలోక్తిగా అంటున్నారు. వనవాసమున సైతము శ్రీరాముడిని అనుసరించిన సీతమ్మతల్లి; రావణవధతో శ్రీరామునికి వచ్చిన గుర్తింపుకు కారణము మాసీతమ్మతల్లే అని శ్రీత్యాగరాజస్వామివారు యుక్తిగా సీతమ్మతల్లి గొప్పదనాన్ని ఈ సంకీర్తన ద్వారా తెలియజేస్తున్నారు.

🙏శ్రీమద్రామాయణం🙏(CD 2-2)

🌹Time:54.47🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

అ. రాజ రాజ వర రాజీవాక్ష విను

రావణారియని రాజిల్లు కీర్తియు (మా)

చ. కానకేగి ఆజ్ఞ మీరక

మాయాకారమునిచి శిఖి చెంతసేయుండి

దానవుని వెంటనే చని అశోక

తరు మూలనుండి

వాని మాటలకు కోపగించి కంట

వధియించకసేయుండి

శ్రీ నాయక యశము నీకే కల్గ

జేయ లేదా త్యాగరాజ పరిపాల (మా)

https://youtu.be/b7qPqb-gmvo

🎵🎵🎵🎵🎵🎵 13

🙏శ్రీమద్రామాయణం🙏(CD 2-2)

అనంత కళ్యాణ గుణరాశి  శ్రీరామచంద్ర ప్రభువు. కనీసం వారియొక్క ఒక్క గుణము మెరుపు మనపై పడితే మన జన్మ ధన్యమౌతుంది. మృదువుగా మాట్లాడడం ఒక సంస్కారము. శ్రీవారి దివ్య గుణములను కీర్తన చేద్దాం. ఈ గుణాలను జాగ్రత్తగా గమనించి మన జీవితాలకు అన్వయించుకొని మన గుణాలను, బ్రతుకును, చిత్తాన్ని శుద్ధి చేసుకుందాము.

భగవంతుని దశావతారాలలో మహనీయమూర్తియైన శ్రీరామచంద్రుని అవతారము బహు చక్కనిదని శ్రీత్యాగరాజస్వామివారు ఈ సంకీర్తన ద్వారా తెలియజేస్తున్నారు.

🙏శ్రీమద్రామాయణం🙏(CD 2-2)

Time:1.42..08

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Kolahalam

మదిలోన యోచన పుట్ట లేదా

మహరాజ రాజేశ్వరా

*పది వేసములలో రామ వేసము*

*బహు బాగనుచు కోరు నన్ను బ్రోవ* (మది)

చ. ఇట్టి వేళ నీదు మట్టు జూపుమని

ఇల్లాలు నీతో ముచ్చటాడదో నా

రట్టు నీ మనసుకెట్టు తోచెనో

రక్షించుటకు త్యాగరాజ నుత (మది)

https://youtu.be/aV1uGdrJjxA

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵14

🙏శ్రీమద్రామాయణం🙏(CD 2-2)

పరులెన్ని అపకారాలు చేసినా శ్రీరాముడు పట్టించుకోరు. ఒక్కచిన్న ఉపకారంచేస్తే చాలు దాన్ని బహు చక్కగా గుర్తుపెట్టుకుంటారు. ఈ కృతజ్ఞతా లక్షణము ఎంతో దివ్యమైన ఈశ్వరీ గుణము.

శ్రీరాముడు మనం చేసిన అపరాధలను గుర్తుపెట్టుకుంటె, అయన ముందు మనము నిలువజాలము. మము దయజూపుమని శ్రీత్యాగరాజస్వామివారు ఈ సంకీర్తన ద్వారా శ్రీరామచంద్రుని శరణు వేడుకుంటున్నారు.

🙏శ్రీమద్రామాయణం🙏(CD 2-2)

🌹Time:1.47.03🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Chakravaakam

ఎటుల బ్రోతువో తెలియ ఏకాంత రామయ్య

*కట కట నా చరితము కర్ణ కఠోరమయ్య* (ఎ)

పట్టి గొడ్డు రీతి భక్షించి తిరిగితి

పుట్టు లోభులను పొట్టకై పొగడితి

దుష్టులతో కూడి దుష్కృత్యముల సల్పి

రట్టు జేసిన త్యాగరాజుని దయతో (ఎ)

https://youtu.be/_KVotQGL_Fw

🎵🎵🎵🎵🎵🎵🎵🎵15

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD 2-2)**

తన అల్పత్వాన్ని మొదట ఎరిగి, తన శక్తికి మించిన ఈ భవసాగరమును దాటించమని, తనపై దయచూడమని శ్రీరామదాసుగారు భక్తవరదుడైన శ్రీరామచంద్రుడ్ని ఈ సంకీర్తన ద్వారా కారుణ్యాలయుడైన రఘురాముడ్ని
ఆర్తితో, ఎలుగెత్తి విలపిస్తూ, శరణు వేడుకుంటున్నారు.

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD 2-2)**

🌹Time:1.47.03🌹

*గురువుగారు చెప్పిన*

*రామదాసు కీర్తన*

నాద నామక్రియ రాగం

*ఏతీరుగ నను దయజూచెదవో* ఇనవంశోత్తమ రామా

నాతరమా భవ సాగర మీదను నళినదళేక్షణ రామా

శ్రీ రఘునందన సీతారమణా శ్రితజనపోషక రామా

కారుణ్యాలయ భక్తవరద నిను - కన్నది కానుపు రామా

మురిపెముతో నా స్వామివి నీవని ముందుగ తెల్పితి రామా

మరవక యిక నభిమానముంచు నీ మరుగుజొచ్చితిని రామా

*క్రూరకర్మములు నేరక జేసితి* *నేరము లెంచకు రామా*

దారిద్ర్యము పరిహారము చేయవె దైవశిఖామణి రామా

గురుడవు నామది దైవము నీవని గురుశాస్త్రంబులు రామా

గురుదైవంబని యెరుగక తిరిగెడు కౄరుడ నైతిని రామా

నిండితి వీ వఖిలాండకోటి బ్రహ్మాండములందున రామా

నిండుగ మది నీ నామము దలచిన నిత్యానందము రామా

వాసవ కమల భవసురవందిత వారధి బంధన రామా

భాసురవర సద్గుణములు గల్గిన భద్రాద్రీశ్వర రామా

వాసవనుత రామదాస పోషక వందన మయోధ్యరామా

దాసార్చిత మాకభయ మొసంగవె దాశరధీ రఘురామా

https://youtu.be/2EUysga8pMQ

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵16

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD 2-2)**

అసూయ లేనివాడు శ్రీరాముడు.
అసూయ లేకపోవడము, అహంకారము లేకపోవడము, ఎవరిని అవమానించే లక్షణం లేకపోవడము, తనస్థితిలో తానుండటము, పరనింద చేయక భూతదయతో, పరుల హితము కోరి పరులు తామని భావించేవారు, ధర్మబుద్ధితో, నిర్మలాంతఃకరణంతో, నిత్యం హరిభక్తితో రమించే వాని జన్మ ధన్యమౌనని శ్రీఅన్నమాచార్యులవారు ఈ సంకీర్తన ద్వారా సద్గుణాలను తెలియజేస్తున్నారు.

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD 2-2)**

🌹Time:1.56.50🌹

*గురువుగారు చెప్పిన అన్నమయ్య కీర్తన*

ఏ కులజుడైననేమి యెవ్వడైననేమి

*ఆకడ నాతడె హరినెఱిగినవాడు*

పరగిన సత్యసంపన్నుడైన వాడే

*పరనిందసేయ దత్పరుడు గాని వాడు*

అరుదైన భూతదయానిధి యగువాడే

*పరులు తామే యని భావించువాడు*

నిర్మలుడై యాత్మనియతి గలుగువాడే

ధర్మతత్పరబుద్ధి దలిగిన వాడు

కర్మమార్గములు తడవనివాడే

మర్మమై హరిభక్తి మఱవనివాడు

జగతి పై హితముగా జరియించువాడే

పగలేక మతిలోన బ్రదికినవాడు

తెగి సకలము నాత్మ దెలిసినవాడే

తగిలి వెంకటేశు దాసుడయినవాడు

http://geetadeeksha.com/

🙏🙏శ్రీమద్రామాయణం🙏🙏(CD 2-2)

ఓ శ్రీ రామయ్యా! మిము తలచుటకు నేను అర్హుడనా? అంటున్నారు శ్రీఅన్నమాచార్యులు. మేము ఎన్నెన్నో పాపాలు చేసినా మీ దగ్గర ఓ గొప్ప సుగుణమున్నది. అన్నివదిలేసి ఆర్తితో మీ పాదం పట్టుకుంటె, ఆ ఒక్క భక్తిని చూసి అనుగ్రహిస్తావు. కృతజ్ఞతా లక్షణము ఎంతో దివ్యమైన అంశమని శ్రీఅన్నమాచార్యులవారు ఈ సంకీర్తన ద్వారా తెలియజేస్తున్నారు.

🙏🙏శ్రీమద్రామాయణం🙏🙏(CD 2-2)

🌹Time:1.47.03🌹

*గురువుగారు చెప్పిన అన్నమయ్య కీర్తన*

*పరమపాతకుడ భవబంధుడ*

*శ్రీహరి నిను దలచ నే నరుహుడనా*

అపవిత్రుడ నే నమంగళుడ గడు నపగతపుణ్యుడ నలసుడను

కపటకలుష పరికరహృదయుడ

నే నపవర్గమునకు నరుహుడనా

అతిదుష్టుడ నే నధికదూషితుడ హతవివేకమతి  నదయుడను

ప్రతిలేని రమాపతి మిము దలచలే నతులగతికి నే
నరుహుడనా

అనుపమ విషయ పరాధీనుడ

నే ననంత మోహ భయాతురుడ

వినుతి◌ి◌ంపగ తిరువే◌ి◌ంకటేశ ఘును లనఘులుగాక నే
నరుహుడనా

https://youtu.be/964mAFW58zY

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵18

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD 3.1)**

మహానుభావుడు శ్రీరామదాసుగారు ఒకసారి బాధలో శ్రీరాముడికే తన బాధను మొరపెట్టుకుంటాడు; కాపాడమని శ్రీరాముడిని వేడుకుంటారు; రక్షించకపోతే శ్రీరాముడినే తిట్టారు. అటువంటి దుఃఖంలో కూడా ఎంత ఆనందం పొందాడో? మన ప్రారబ్ధాన్ని బట్టి సుఖదుఃఖాలు వస్తుంటాయని మనసులో శ్రీరాముడినే తలచుకుంటూ శ్రీరామదాసుగారు ఈ సంకీర్తనతో శ్రీరాముడిని శరణు వేడుకుంటున్నారు.

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD 3.1)**

🌹Time 1.27.28🌹

*గురువుగారు చెప్పిన*

*రామదాసు కీర్తన*

రామా దైవశిఖామణి సురరాజ మనోజ్ఞ్వల భూమణి

తామరసాక్ష సుధీమణీ భవ్యతారక భక్త చింతామణి

నాడే మిమ్ము వేడుకొంటిగా శరణాగత బిరుదని వింటిగా

వేడుక మిము బొడగంటిగా నన్ను దిగనాడ వద్దంటిగా

*చింతసేయగ నేమిలేదుగా ముందుజేసిన గతి తప్పబోదుగా*

ఇంతకు మిక్కిలి రాదుగా నే నితరుల కొలిచేది లేదుగా

తమ్ముడు నీవొక జంటను రామదాసుని రక్షించుటను

సమ్మతినుండు మా యింటను భద్రాచలవాస నీ బంటును

https://gaana.com/song/rama-daiva-sikhamani-1

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵 19

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD-4.1)**

సామ దాన భేద దండోపాయములలో నీవు నేర్పరివి శ్రీరామయని శ్రీత్యాగరాజస్వామివారు శ్రీరామచంద్రుడ్ని కీర్తిస్తారు. శత్రువుతో మొదట సౌమ్యంగా మాట్లాడి లొంగకపోతే దానము - ఒకటి యిచ్చి వదిలించుకోవడము, దానికి లొంగకపోతే బెదిరించాలి, దానికి లొంగకపోతే శిక్షించాలి. శ్రీరాముడిలో నున్న సుగుణాల్ని శ్రీత్యాగరాజస్వామివారు ఈ సంకీర్తనలో దర్శించారు.

🌹Time:1.37.54🌹

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD-4.1)**

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Kaapi Naaraayani

*సరస సామ దాన భేద దండ చతుర*

సాటి దైవమెవరే బ్రోవవ

పరమ శాంభవాగ్రేసరుండగుచు

పల్కు రావణుడు తెలియ లేక పోయె (సరస)

హితవు మాటలెంతో బాగ పల్కితివి

సతముగానయోధ్యనిత్తునంటివి

నత సహోదరుని రాజు చేసి రాక

హతము జేసితివి త్యాగరాజ నుత (సరస)

https://youtu.be/NgWfGS8WL9Y

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵20

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD-5.1)**

కోదండాన్ని ఒక ఆటవస్తువులా, లీలగా శ్రీరాముడు ఆడుతాడట. ఈయన కోదండము నిర్వహించే తీరు ఏ ధనిష్కుడు కూడా నిర్వహించలేడట. చిత్రంగా ధనుస్సును ఎక్కడైనా పట్టుకొని బాణాల్ని ప్రయోగించగలడట.  కోదండరాముడ్ని బ్రోవమని ఈ సంకీర్తన ద్వారా శ్రీత్యాగరాజస్వామివారు వ్యక్తము చేస్తున్నారు.

🙏🙏శ్రీమద్రామాయణం🙏🙏(CD-5.1)

🌹Time:36.26🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Kuntala Varaali

శర శర సమరైక శూర

శరధి మద విదార

అ. సుర రిపు మూల బలమను తూల

గిరులకనల సమమౌ శ్రీ రామ (శర)

చ. తొలి జేసిన పాప వన కుఠారమా

కలనైనను సేయగ లేని

బలు విలును విరిచి వెలసిన శ్రీ రఘు

కుల వర బ్రోవుము త్యాగరాజ నుత (శర)

https://youtu.be/e0-b0tE2Bh8

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵 21

🙏శ్రీమద్రామాయణం🙏(CD-5.1)

దండకారణ్యంలో పంచవటి దగ్గర గోదావరిలో స్నానము చేసిన శ్రీరామచంద్రమూర్తి యొక్క జటల నుండి జాలువారుతూ నీటి చుక్కలు పడుతున్నాయట. ఈ స్వరూపము ఎలావుందంటే గంగాభిషేకం చేసుకున్న శివుడుగా నున్నట్లున్నదట. శ్రీరాముడు త్రిమూర్త్యాత్మక స్వరూపముగా వచ్చారు. యిక చేయబోయే అసురసంహారానికై శ్రీరామునిలో దాగిన రుద్ర స్వరూపము వ్యక్తమయ్యే మహోన్నతాంశమును శ్రీత్యాగరాజస్వామివారు ఈ సంకీర్తన ద్వారా నిన్నెవరని నిర్ణయించేను శ్రీరామ అని శ్రీరాముడిని కీర్తిస్తున్నారు.

🙏శ్రీమద్రామాయణం🙏(CD-5.1)

🌹Time:43.19

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Devamruta Varshini

ఎవరని నిర్ణయించిరిరా

నిన్నెట్లారాధించిరిరా నరవరు(లెవరని)

*శివుడనో మాధవుడనో కమల*

*భవుడనో పర-బ్రహ్మమనో* *ని(న్నెవరని)*

శివ మంత్రమునకు మ జీవము

మాధవ మంత్రమునకు రా జీవముయీ

వివరము తెలిసిన ఘనులకు మ్రొక్కెద

వితరణ గుణ త్యాగరాజ వినుత

https://youtu.be/4x_BfWGfUpo

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵22

🙏శ్రీమద్రామాయణం🙏(CD-5.1)

శ్రీరామచంద్రమూర్తికి అగస్త్యులవారు ధనుస్సును యిచ్చారు. ధనువును శ్రీరామచంద్రమూర్తి పటుకున్న వెంటనే దేవతలు కుసుమవృష్టి కురిపించగా, శ్రీరామచంద్రమూర్తి శార్ఙ్గపాణియైన శ్రీమహావిష్ణువుగా దర్శనమిచ్చాడట.
శ్రీరామచంద్రమూర్తి బాణప్రయోగాన్ని
శ్రీత్యాగరాజస్వామివారు ఈ సంకీర్తన ద్వారా భావిస్తూ, యిన్ని బాణాలనేల సమకూర్చావు శ్రీరామచంద్రా యని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు!
ఒక్క బాణాన్ని ఎక్కుపెట్టితే, అందులోంచి వేలకొలది రావటం ఎవరికైనా సాధ్యమౌతుందా?
లీలామయమైనటువంటి వైభవాన్ని చూపించేవారికే సాధ్యమౌతుందని
శ్రీత్యాగరాజస్వామివారు ఈ సంకీర్తన ద్వారా  వ్యక్తం చేస్తున్నారు.

🙏శ్రీమద్రామాయణం🙏(CD-5.1)

🌹Time:37.25🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Madhyamaavathi

ఎవరిచ్చిరిరా శర చాపములు

నీకిన కులాబ్ధి చంద్ర

అవతరించు వేళనుండెనో లేక

అవనికేగి ఆర్జించితివో శ్రీ రామ నీ(కెవ)

*ఒకటేసి పది నూరై వెయ్యై*

*చెకపికలాడి శత్రులనణచెనట*

వికలుని కాకిని బ్రోవ త్రి-మూర్తులు

వెనుక తీసిరట

సకల నదీ పతికై ద్రుమకుల్యల

సంహరించెనట

ప్రకట కీర్తి కల్గిన కోదండ

పాణి శ్రీ త్యాగరాజ వినుత నీ(కెవ)

https://youtu.be/ixGOOwYO1ds

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵 23

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD-5.2)**

మారీచుడు భయ యోగి. 12 ఏళ్ళ వయస్సులో విశ్వామిత్రుడితో రాముడు కొట్టిన దెబ్బకు నేను (మారీచుడు) నూరు యోజనాల మేర ఎగిరి సముద్రంలో పడ్డాను. సుబాహుడు తగులబడ్డాడు. రెండవసారి మేము మృగరూపాలు ధరించి దండకారణ్యంలో మునులను హింసిస్తూ వుండేవాళ్ళము. ఆసమయంలో రాముడు, తన తమ్ముడు, సీతమ్మతో కలసి వచ్చినప్పుడు, నేను అతడిని హింసిద్దామని ముందుకు దూకాను.

శ్రీరామచంద్రుడు నాపై  (మారీచుడు) రెండవసారి బాణప్రయోగం చేయగా ఎలాగో తప్పించుకొని  తపస్విగా మారాడట మారీచుడు. అప్పుడు ఏచెట్టును చూసినా ధనుస్సు నెక్కుపెట్టిన శ్రీరాముడే కన్పిస్తూ అరణ్యమంతా, ప్రకృతంతా అతనికి రామమయమైనదట.  నిరంతర చింతన వల్ల యోగులుగా మారడమనే భాగవతధర్మం కన్పిస్తుంది. కళ్ళు తెరచినా, కళ్ళు మూసినా మారీచునికి శ్రీరామచంద్రుడు కన్పిస్తుండడాన్ని శ్రీరామదాసుగారు అనుభవిస్తూ ఈ సంకీర్తన ద్వారా తెలియజేస్తున్నారు.

🙏శ్రీమద్రామాయణం🙏(CD-5.2)

🌹Time:19.57🌹

*గురువుగారు చెప్పిన  రామదాసు కీర్తన*

వరాళి రాగము ---  ఆది తాళము

*అంతా రామ మయం*
*ఈ జగమంతా రామ మయం*|అం|

అంత రంగమున ఆత్మా రాముండనంత రూపముల వింతలు సలుపగ....|అం|

సోమ సూర్యులును సురలు తారలును

ఆ మహాంబుధులు అవనీజంబులు|అం|

అండాండంబులు పిండాండంబులు బ్రహ్మాండంబులు బ్రహ్మలు మొదలుగ|అం|

నదులు వనంబులు *నానా మృగములు*

విదిత కర్మములు వేద శాస్త్రములు |అం|

అష్ట దిక్కులును ఆదిశేషుడును

అష్ట వసువులును అరిషడ్వర్గము |అం|

ధీరుడు భద్రాద్రి రామదాసుని కోరిక నొసగెడు తారక నామము |అం|

https://m.soundcloud.com/bhadrachala-ramadasu/antha-ramamayam-pahi-rama?in=bhadrachala-ramadasu/sets/ramadasu-108-keerthanalu

🎵🎵🎵🎵🎵🎵🎵🎵24

మతంగవనంలోని మహర్షుల శుశ్రూష,
సాంగత్యముతో శబరికి శ్రీరామచంద్రమూర్తి దర్శనభాగ్యము కలిగింది. శ్రీరాముని సన్నిధిలోనే శబరి శరీర త్యాగంచేసి, అక్షయలోకాలకు వెళ్ళింది. ఎవరికీ దొరకనటువంటి అద్భుతమైన భాగ్యము శబరికి దొరకింది. భగవంతుని సన్నిధిలో సాయుజ్యము పొందిన శబరి దివ్యత్వాన్ని పొందిన భాగ్యమే భాగ్యమని శ్రీత్యాగరాజస్వామివారు అనుభవిస్తూ ఈ సంకీర్తన ద్వారా తెలియజేస్తున్నారు.

🙏శ్రీమద్రామాయణం🙏(CD-5.2)

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Mukhaari-entani nE

🌹Time:1.30.16🌹

ఎంతని నే వర్ణింతును శబరీ భాగ్య(మెంత)

దాంతుల వర కాంతలు జగమంత నిండియుండగ (ఎ)

కనులార సేవించి కమ్మని ఫలములనొసగి

తనువు పులకరించ పాద యుగములకు మ్రొక్కి

ఇన కుల పతి సముఖంబున *పునరావృత్తి రహిత*

*పదమును పొందిన* త్యాగరాజ నుతురాలి పుణ్యంబును(ఎ)

http://mio.to/album/M.+Balamuralikrishna/Thyagaraja+Krithis+8

🎵🎵🎵🎵🎵🎵🎵

హనుమంతుడికి అశోకవనము స్ఫురణకు రాగానే శ్రీరామచంద్రమూర్తిని, లక్ష్మణ సమేతుడైన శ్రీరామచంద్రునిగా ధ్యానించారు. లక్ష్మణ సమేతుడైన శ్రీరామచంద్రుడుని ధ్యానించడము రక్షణ నిస్తుంది. ఒక విశేషమైన కార్యసిద్ధి నిస్తుంది. లక్ష్మణ సమేతుడైన శ్రీరామచంద్రుని రక్షణ శ్రీత్యాగరాజస్వామివారు అనుభవిస్తూ ఈ సంకీర్తన ద్వారా తెలియజేస్తున్నారు.

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD-7.1)**

🌹Time:1.05.25🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

Raga Darbaaru

*ముందు వెనుకయిరు పక్కల తోడై*

ముర ఖర హర రారా

ఎందు కాన నీయందము వలె రఘు

నందన వేగమే రారా (ము)

చండ భాస్కర కులాబ్ధి చంద్

కోదండ పాణియై రారా

*అండ కొలుచు సౌమిత్రి సహితుడై*

అమిత పరాక్రమ రారా (ము)

ఓ గజ రక్షక ఓ రాజ కుమార
ఓంకార సదన రారా

భాగవత ప్రియ బాగ బ్రోవవయ్య

త్యాగరాజ నుత రారా (ము)

http://mio.to/album/Neyveli+Santhanagopalan/Neyveli+Santhanagopalan+-+Carnatic+Classical+Vocal+%281999%29

♪♪♪♪♪♪♪♪[26]

ఓ శ్రీరామ మనోహర రామ! మీ సొగసు సామాన్యమైనది కాదయ్యా! మీరు తేటకనులతో, కనులార నన్ను చూచి అనుగ్రహింపుడు. సాక్షాత్తు పరమేశ్వర స్వరూపమైన హనుమంతుడు, కడు వందనీయమైన శ్రీరాముని యొక్క దివ్య మంగళ విగ్రహాన్ని వర్ణిస్తున్నారు.

శ్రీరామచంద్రుల యొక్క చిరునవ్వు, ముంగురులు, తేటకనులతో గల ముగ్ధ కమనీయ రూపము మనోహరము. యిటువంటి సొగసు నెవరు చూడగలరు? మైమరపించే చిరునవ్వు, మెరయు ముఖారవిందముతో వెలుగొందుతూ, కోదండపాణిని ధరియించిన అభయ ప్రదాత శ్రీరాముడు. యిలాంటి కమనీయమూర్తియైన శ్రీరాములవారి సొగసును శ్రీత్యాగరాజస్వామివారు భావించి ఈ సంకీర్తనను రచించారు.

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD-7.2)**

🌹Time:1.55.19🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*-

Raga Kannada Gaula

సొగసు జూడ తరమా నీ

నిగ-నిగమనుచు కపోల

యుగముచే మెరయు మోము (సొ)

అమరార్చిత పద యుగము

అభయ ప్రద కర యుగము

కమనీయ తను నిందిత

కామ కామ రిపు నుత నీ (సొ)
వర బింబ సమాధరము
వకుళ సుమంబులయురము

కర ధృత శర కోదండ

మరకతాంగ వరమైన (సొ)

*చిరు నగవులు ముంగురులు*

*మరి కన్నుల తేట*

*వర త్యాగరాజ*

*వందనీయ యిటువంటి*

https://youtu.be/POb5L1iVTAE

🎵🎵🎵🎵🎵🎵🎵🎵27

అశోకవనంలో వున్న సీతమ్మతల్లి కడు దుఃఖితురాలై పది నెలల్లో జరగని అద్భుతము, రెండు నెలల్లో జరుగుతుందా అని నిరాశచెంది శరీరము త్యజించాలనుకున్నది. శుభసూచకంగా ఆసమయంలో ఆమె ఎడమ కన్ను అదిరింది. అటువంటి పరిస్థితులల్లో ఆమెను ఆపనిచేయనీకుండా, నిరాశను తుడిచి ధైర్యపరచింది శ్రీరాముడు పంపిన హనుమంతుడు. భగవత్ భక్తుల్ని కష్టపరిస్థితులలో వాళ్ళు తప్పు చేయబోతున్నప్పుడు భగవంతుడు పట్టి నిలుపుతాడన్నదానికి సీతమ్మతల్లి చరిత్ర గొప్ప ఉదాహరణ. శ్రీరాముడు మనల్ని గమనించుటలేదు, రక్షించుటలేదన్న నిరాశ మనకు కలుగవచ్చు కాని అయన గమనించుకుంటారు.
శ్రీఅన్నమాచార్యులవారు ఈ సంకీర్తనద్వారా శ్రీరామభక్తులకు ఎప్పుడూ దెబ్బ వుండదని పరమాత్ముని భక్తరక్షణ గురించి గొప్ప ధీమాను వ్యక్తము చేస్తున్నారు. శ్రీరామరక్ష సర్వజగద్రక్ష!

🙏శ్రీమద్రామాయణం🙏(CD-7.2)

🌹Time:1.21.07 (CD 7.2)

శ్రీమద్రామాయణం
*గురువుగారు చెప్పిన అన్నమ్మయ్య కీర్తన
*ఏ పురాణముల నెంత వెదికినా శ్రీపతి దాసులు చెడరెన్నడును*
హరి విరహితములు ఆగొన్నాళ్ళకు | విరసంబులు మరి విఫలములు

నరహరి గొలిచిటు నమ్మిన వరములు | నిరతము లెన్నడు నెలవులు చెడవు

|| కమలాక్షుని మతిగానని చదువులు  కుమతంబులు బహు కుపథములు  జమళి నచు◌ాతుని సమారాధనలు | విమలములేకాని వితథము గావు ||  శ్రీవల్లభుగతి జేర నిపదవులు | దావతులు కపట ధర్మములు |  శ్రీవే◌ి◌ంకటపతి సేవి◌ి◌ంచు సేవలు | పావనము లధిక  భాగ్యపు సిరులు ||

https://youtu.be/h4_kHpIYKWU

🎵🎵🎵🎵🎵🎵🎵🎵28

ఓ శ్రీరామ! మీ సొగసుకు సరిగల వారెవ్వరు?  మీ సొగసు యితరులందు కన్పించదు. రాజులందరితో చేరి వున్న నా శ్రీరామ! మీ పాదాలను ఆశ్రయించాను, నన్ను అనుగ్రహించడానికి యిది సరైన సమయము. పూర్వ జన్మ విశేషముతో మీ పాదాలను భావించే భాగ్యము నాకు కలిగింది. నన్ను నీవు రక్షించక పోతే యిక రక్షించగలవారెవ్వరు? ఆలస్యం సేయక, నన్ను అనుగ్రహింపుడని శ్రీత్యాగరాజస్వామివారు ఈ సంకీర్తన ద్వారా శ్రీరాములవారిని శరణు వేడుకుంటున్నారు

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD-7.2)**

🌹 Time:1.56.19 🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*-

Sankarabharanam Ragam

నాపాలి శ్రీ రామ భూ-పాలక స్తోమ

కాపాడ సమయము నీ పాదములీరా

చ1. భళి భళి భక్తుల పూజా ఫలము నీవనుకొంటి

నళిన లోచన నీకు నలుగు పెట్టేరా (నా)

*కోటి మన్మథులైన సాటిగా నీ* *సొగసు*

*నాటియున్నది మదిని మేటి శ్రీ రామ* (నా)

చ3. తొలి పూజా ఫలమేమో కలిగె నీ పద సేవ

నలువకైనను నిన్ను తెలియగ తరమా (నా)

చ4. పతిత పావన నీవు పాలించకుంటేను

గతి మాకెవరు మమ్ము గ్రక్కున బ్రోవు (నా)

చ5. కోరి నీ పద సేవ సారెకు సేయను తలచి

మా రమణ నా లోనే మరులుకొన్నాను (నా)

*నిరుపేదకబ్బిన నిధి రీతి దొరిగితివి*

*వర త్యాగరాజుని వరద మ్రొక్కేరా* (నా)

https://youtu.be/1lTF5ic897o

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵29

ఓ లావణ్య రామ! మీరు కనులార నన్ను చూచి అనుగ్రహింపుడు! మీ మనస్సు, మీ అందము, మీ పద్ధతులు అపూర్వమైనవి. ఇతరులను నేనెందుకు ఆశ్రయిస్తానని శ్రీత్యాగరాజస్వామివారు శ్రీరాములవారిపై తనకున్న ధీమాను, ప్రేమను ఈ సంకీర్తన ద్వారా వ్యక్తము చేశారు.

🙏శ్రీమద్రామాయణం🙏(CD-7.2)

🌹Time:1.56.07 🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*-

Raga Poorna Shadjam

ప. లావణ్య రామ కనులార జూడవే అతి (లా)

అ. శ్రీ వనితా చిత్త కుముద

శీత-కర శతానన్యజ (లా)

*నీ మనసు నీ సొగసు నీ దినుసు వేరే*

తామస మత దైవమేల త్యాగరాజ నుత దివ్య (లా)

https://youtu.be/yBZ9_jDfDmo

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵30

జగన్మంగళాకారుడు, జగన్మోహనాకారుడైన శ్రీరామచంద్రుని యొక్క ముగ్ధ మనోహర రూపాన్ని మహానుభావులంతా ధ్యానిస్తూ పరవశించి, మైమరచి పోతున్నారట!

శ్రీత్యాగరాజస్వామివారు ప్రభుపైన రఘురామునిపై పెల్లుబికే భక్తి ప్రేమల, తాదాత్మ్యానందాలతో ఈ సంకీర్తనను రచించారు.

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD-7.2)**

🌹Time:1.56.44 🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*

ఎందరో మహానుభావులందరికి వందనము

*చందురూ వర్ణూనీ యంద* *చందమును* *హృదయారవిందమున జూచి*

*బ్రహ్మానందమనుభవించు* *వా(రెందరో)*

చ1. సామ గాన లోల మనసిజ లావణ్య

ధన్య మూర్ధన్యు(లెందరో)

చ2. మానస వన చర వర సంచారము సలిపి

మూర్తి బాగుగ పొడగనే వా(రెందరో)

చ3. సరగున పాదములకు స్వాంతమను

సరోజమును సమర్పణము సేయు వా(రెందరో)

చ4. పతిత పావనుడనే పరాత్పరుని గురించి

పరమార్థమగు నిజ మార్గముతోను

పాడుచును సల్లాపముతో

స్వర లయాది రాగములు తెలియు వా(రెందరో)

చ5. హరి గుణ మణి-మయ సరములు గళమున

శోభిల్లు భక్త కోటులిలలో

తెలివితో చెలిమితో కరుణ కల్గి

జగమెల్లను సుధా దృష్టిచే బ్రోచు వా(రెందరో)

చ6. హొయలు మీర నడలు కల్గు సరసుని

సదా కనుల జూచుచును పులక శరీరులై

ఆనంద పయోధి నిమగ్నులై

ముదంబునను యశము కల వా(రెందరో)

చ7. పరమ భాగవత మౌని వర శశి

విభా-కర సనక సనందన

దిగీశ సుర కింపురుష కనక కశిపు

సుత నారద తుంబురు

పవన సూను బాల చంద్ర ధర శుక

సరోజ భవ భూ-సుర వరులు

పరమ పావనులు ఘనులు శాశ్వతులు

కమల భవ సుఖము సదానుభవులు గాక(యెందరో)

చ8. నీ మేను నామ వైభవంబులను

నీ పరాక్రమ ధైర్యముల

శాంత మానసము నీవులను

వచన సత్యమును రఘువర నీయెడ

సద్భక్తియు జనించకను దుర్మతములను

కల్ల జేసినట్టి నీ మది-

నెరింగి సంతసంబునను గుణ

భజనానంద కీర్తనము సేయు వా(రెందరో)

చ9. భాగవత రామాయణ గీతాది

శ్రుతి శాస్త్ర పురాణపు

మర్మములను శివాది షణ్మతముల

గూఢములను ముప్పది ముక్కోటి

సురాంతరంగముల భావంబుల-

నెరింగి భావ రాగ లయాది సౌఖ్యముచే

చిరాయువుల్  కల్గి నిరవధి సుఖాత్ములై

త్యాగరాజాప్తులైన వా(రెందరో)

చ10. పేమ ముప్పిరికొను వేళ

నామము తలచే వారు

రామ భకుడైన త్యాగ-

రాజ నుతుని నిజ దాసులైన వా(రెందరో)

https://youtu.be/miZlfSPbKdY

31

లక్ష్మణుడు రావణాసురుడితో యుద్ధం చేయగా, రావణాసురుడు శక్తి అనే ఆయుధాన్ని ప్రయోగించగా లక్షణుడు మూర్ఛపోయాడు. అతడు మూర్ఛపోగానె రావణాసురుడు లక్ష్మణుడ్ని ఎత్తుకుపోవాలనుకున్నాడు.  శ్రీ రామునివైపు ఎప్పుడూ యిద్దరుంటారు. శ్రీరామునికి  ఎడమవైపు సీతమ్మ, కుడివైపు లక్ష్మణుడు వుంటారు. "దక్షిణే లక్ష్మణోయస్య

వామె జనకాత్మజః" శ్రీరామునికి ఒక ప్రక్కన వున్న సీతమ్మను రావణాసురుడు తీసుకుపోయాడు. రెండవ ప్రక్కన వున్న లక్ష్మణుడ్ని కూడా తీసుకుపోతె, శ్రీరాముడు బలహీనుడవుతాడేమోనని అనుకున్నాడేమో; ఇది ఆలోచించవలసిన అంశము.  శ్రీరామునికి యిరుప్రక్కలా నిలబడి కొలిచే ముచ్చటంతా వారిద్దరిదే అని వారిద్దరి యొక్క గొప్ప సౌభాగ్యాన్ని  శ్రీత్యాగరాజస్వామివారు ఈసంకీర్తనద్వారా అభినందిస్తూ వ్యక్తపరుస్తున్నారు.

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD-9:1)**

🌹Time: 45:36🌹

*గురువుగారు చెప్పిన త్యాగరాజకీర్తన*
Raga Kharahara Priya

ప్రక్కల నిలబడి కొలిచే ముచ్చట
 *బాగ తెల్ప రాదా*  O
చుక్కల రాయని కేరు మోము గల
సు-దతి సీతమ్మ సౌమిత్రి  రామునికిరు (ప)
తనువుచే వందన మొనరించుచున్నారా
చనువున నామ కీర్తన సేయుచున్నారా
మనసున  తలచి మైమరచియున్నారా
నెనరుంచి త్యాగరాజునితో హరి హరి మీరిరు (ప)
https://youtu.be/4ne1VepXgPs

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵32

సృష్టిలో వున్న సర్వభూతములకు, సర్వభూతముల నుండి భగవానుడు రక్షణనిస్తానని "సర్వభూతేభ్యో దదామి" అని అభయమిచ్చారు. ఈమాట అనగలిగే శక్తి భగవంతునికి తప్ప మరెవ్వరికి వుంటుంది?

నువ్వు తప్ప నాకు అన్యము లేదన్న భావముతో, నేను మీవాడను అనడము సామాన్యము కాదు. యివి రెండూ భగవంతుడిని మనవైపు లొంగదీసుకొనే మంత్రాలు. "తవాస్మి, ప్రపన్నాయ" అని ఒక్కసారి భగవంతునికి శరణాగతి చెందితే, భగవంతుడు వారిని రక్షిస్తానని అభయమిచ్చారు. ఇది నా వ్రతము అన్నారు. సర్వ ప్రాణి కోట్లకు అధికారము గల పరమేశ్వరుడు శ్రీరామచంద్రమూర్తి కనుక శ్రీరామచంద్రమూర్తి సువ్రతుడు.

విభీషణుడు శ్రీరామచంద్రమూర్తిని శరణువేడారు. ఈ విభీషణ శరణాగతి సన్నివేశాన్ని శ్రీరామదాసుగారు ఆర్తితో ఈ సంకీర్తన ద్వారా ప్రార్థిస్తున్నారు. నేను మీవాడను, యిక నాదేమీలేదు; నేను రామునివాడను అని ఒక్కసారి అనుకోండి యిక ఏవిచారములేదే అని ఈ సంకీర్తన ద్వారా శ్రీరామదాసుగారు శరణాగతిభావాన్ని వ్యక్తపరుస్తున్నారు.

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵36

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD-9.1)**

🌹Time:22.48🌹

గురువుగారు చెప్పిన  రామదాసు కీర్తన*

*రాముని వారము మాకేమి విచారము*

*స్వామి నీదే భారము దాశరథే జీవాధారము

తెలిసి తెలియ నేరము మాదేవునిదే యుపకారము

తలచిన శ్రీరామ మది పులకాంకుర పూరము

ఘోరాంధకారము సంసారము నిస్సారము

శ్రీరాముల యవతారము మది చింతించుట వ్యాపారము

ఎంతెంతో విస్తారము అవతల యొయ్యారము

ఎంతో శృంగారము మా

సీతేశుని యవతారము

ఇతరుల సేవకోరము రఘుపతిసే నమ్మునవారము

అతిరాజసుల జేరము మారాముని దాసులైనాము

పరమేశ వసిష్ఠ పరాశర నారద శౌనక శుక

సురపతి గౌతమ లంబోదర గుహ సనకాదులు

ధర నిజ భాగవతాగ్రేసరులెవరో వారెల్లరు

వర త్యాగరాజునికి పరమ బాంధవులు మనసా (సీ)

https://youtu.be/7XsdIZW56Ok

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵33

"తవాస్మి, ప్రపన్నాయ" అని మనము భగవంతునితో
నీవాడను, భగవంతునికి సంబంధించినవారము అని శరణువేడుకోవాలి. మనకు మనమే లోకసంబంధం విడచిపెట్టి, లోకేశ్వరునితోనే సంబంధం పెట్టుకోవాలి. మనసా, వాచా, కర్మణా త్రికరణ శుద్ధిగా "సక్రుదేవా" అని మన తప్పు తెలుసుకొని భగవంతుడిని శరణు వేడితే భగవంతుడు
మనల్ని రక్షిస్తారు.

శ్రీరామచంద్రమూర్తి, శత్రువైన రావణుడిని కూడా శరణు వేడితే అభయమిస్తానని వాగ్ధానమిచ్చారు. అభయమిచ్చి రక్షించడము నావ్రతమన్నారు. సీతమ్మ మాయమ్మ, శ్రీరాముడు మాతండ్రి; ఇదే మాపరివారమని శ్రీత్యాగరాజస్వామివారు ఈసంకీర్తన ద్వారా కీర్తిస్తున్నారు. ఈమాట అనగలిగేశక్తి ఎంతమందికి వుంటుంది? కారుణ్యాలయుడైన శ్రీరామచంద్రమూర్తిపై, సీతమ్మలపై భక్తి, ప్రేమ పెల్లుబుకులతో వారిని దివ్యమైన మాతాపితరుల సంబంధంతో శరణు వేడుతూ శ్రీత్యాగరాజస్వామివారు ఈసంకీర్తన ద్వారా వారిని కొనియాడున్నారు.

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD-9.1)**

🌹Time:22.52🌹

గురువుగారు చెప్పిన శ్రీత్యాగరాజకీర్తన*

Raga Vasanta

సీతమ్మ మాయమ్మ శ్రీ రాముడు మా తండ్రి

సీతమ్మ మా-అమ్మ శ్రీ రాముడు మా తండ్రి

వాతాత్మజ సౌమిత్రి వైనతేయ రిపుమర్దన
ధత-భరతాదులు సోదరులు మాకు ఓ మనసా (సీ)
వాత-ఆత్మజ సౌమిత్రి వైనతేయ రిపు-మర్దన ధత భరత-ఆదులు సోదరులు మాకు ఓ మనసా (సీ)

పరమేశ వసిష్ఠ పరాశర నారద శౌనక శుక
సురపతి గౌతమ లంబోదర గుహ సనకాదులు
ధర నిజ భాగవతాగ్రేసరులెవరో వారెల్లరు
వర త్యాగరాజునికి పరమ బాంధవులు మనసా (సీ)

https://youtu.be/52jynvNklOc

♪♪♪♪♪♪♪♪♪♪34

ధర్మ రక్షణ కావించే ఓ రామ, నీకన్నా
గొప్పవారెవరయ్యా!శ్రీరామచంద్రమూర్తి అభయమిచ్చానురా అని విభీషణుడికి రాముడు కబురు పంపారు. వచ్చాక అభయమిచ్చేది కాదు. అతనికి ముందుగానే కబురు పంపగా,

విభీషణుడు వచ్చి శ్రీరామచంద్రమూర్తితో సర్వ ప్రాణికోట్లకు దిక్కయిన మిమ్ము శరణు వేడుతున్నానని అంటారు. (భవంతం సర్వభూతానాం శరణ్యం శరణం గతః అంటారు.)
భక్తికి పట్టం కట్టి అటు తరువాత భగవత్ విరోధులను శిక్షిస్తున్నాడు రాముడు. భగవంతుడు అభయమిచ్చిన సన్నివేశం భక్తులకు ఇష్టం కనుక శ్రీత్యాగరాజస్వామివారు రాముడ్ని నిలదీసి మరీ అడుగుతున్నారు ఈకీర్తనలో!!! *సువ్రతః సుముఖః సూక్ష్మః సుఘోషః సుఖదః సుహృత్*
విభీషణుని భక్తికి మెచ్చి అతనికి లంకా పట్టణ మొసగితివే ఓ రామయ్యా! ఈ సన్నివేశాన్ని శ్రీత్యాగరాజస్వామివారు గుర్తుకు తెచ్చుకుంటూ శతృవుకి సోదరుడని కూడా చూడకుండా రవ్వ అంటె ఎటువంటి చర్చకు అవకాశమీయకుండా విభీషణునికి అభయమిచ్చితివే ఓ శ్రీరామయ్యా! నేను ఆపాటి కాదా ఏమి? నేను మీ శత్రువు తమ్ముడ్నా ఏమిటి? మీరు నన్ను ఎందుకు అనుగ్రహించటంలేదని శ్రీత్యాగరాజస్వామివారు ఆర్తితో శ్రీరామయ్యతండ్రిని కృపచేయమని ప్రార్థిస్తున్నారు -
ఓ శ్రీరామయ్యా! మీతో సరితూగగలవారెవ్వరు? దయతో నన్ను అనుగ్రహింపుడని ఈసంకీర్తన ద్వారా శ్రీత్యాగరాజస్వామివారు శ్రీరామచంద్రమూర్తిని శరణు వేడుకుంటున్నారు.

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD-9.1)**

🌹Time:29:11🌹

ఎవ్వరే రామయ్య నీసరి
రవ్వకు తావు లేక సు-జనులను
రాజిగ రక్షించువా(రెవ్వరే)
*పగవానికి సోదరుడనియెంచక*
భక్తి నెరిగి లంకా పట్టణ మొసగగా నగధర సుర భూ-సుర పూజితవర
నాగ శయన త్యాగరాజ వినుత సరి (యెవ్వరే)

https://youtu.be/hA63xTgarfU

35

రావణాసురుడి బాధను తట్టుకోలేక విభీషణుడు తనను కాపాడమని శ్రీరామచంద్రమూర్తికి మొరపెట్టుకోగానే, రవ్వ అంటె ఎటువంటి చర్చకు అవకాశమీయకుండా సుగ్రీవుడు మొదలైన వారందరిని మారు మాట్లాడనీయకుండా విభీషణునికి అభయమిచ్చావే ఓ శ్రీరామయ్యా! అని శ్రీత్యాగరాజస్వామివారు ఈ సంఘటనను గుర్తుచేసుకొన్నారు. శ్రీరాములవారిని నిలదీసి అడగడానికి ఆవకాశమిచ్చిన విభీషణునికి నమస్కారం చేసుకుందాము.
శ్రీత్యాగరాజస్వామివారు ఈసమావేశాన్ని మదినూహించుకొని ఈ సంకీర్తనద్వారా తనను త్వరలో అనుగ్రహింపుడని శ్రీరామచంద్రమూర్తిని వేడుకుంటుంన్నారు.

**శ్రీమద్రామాయణం(CD-9.1)**

Time:29:57

*మున్ను రావణ బాధ నోర్వక*
*విభీషణుడు మొరపెట్టగ రామచంద్ర*
*మన్నింతుననుచు కుల బిరుదులను పొగడిnన*
*మాటల మరచితివో శ్రీరామచంద్ర*(ము)
మును వజ్ర బాధల నోర్వ జాలకను
ఇనజుండు నిను రామచంద్ర
కొనియాడ పరితాపమును జూచి
వాని మది కొదవ తీర్చిన రామచంద్ర (ము)

మును హేమ కశిపు బాధల సహింప లేక
మొర హరియన రామచంద్ర
చనువుతో ప్రహ్లాదు సంతాపమును
తీర్చి సౌఖ్య మొసగిన రామచంద్ర (ము)
మున్ను నీమహిమ నే విన్నది కాని
నమ్మని వంద్య శ్రీరామచంద్ర
పన్నాగాధిప శయన పాలించి నా వెతలు
పరిహరించవే రామచంద్ర (ము)
రాజ రాజ వి-రాజ వాహ రవి కుల జలధి
రాజ రాఘువ రామచంద్ర
రాజీవనేత్ర భవ స్తుత త్యాగ -
రాజ వందిత రామచంద్ర (ము)
https://youtu.be/yGagmDwW0ol

🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵🎵36

విభీషణుడు తనను కాపాడమని మొరపెట్టుకోగానే  అభయమిచ్చావే ఓశ్రీరామ! శరణు వేడుకోగానే ద్రౌపదికి రక్షణ నొసగితివే,  ప్రహ్లాదున్ని దయతో కాపాడితివే స్వామి! ఒక్కసారి విభీషణుడు మిమ్ము శరణు వేడగానే అంతగా అనుగ్రహించావే ఓశ్రీరామ!
ఊహతెలిసిన దగ్గర నుంచి ఆర్తితో విలపిస్తూ నాపై దయచూపమని వేడుకుంటున్నాను. త్వరలో తనను అనుగ్రహింపుమని శ్రీత్యాగరాజస్వామివారు ఈసంకీర్తనద్వారా  శ్రీరామచంద్రమూర్తిని శరణు వేడుకుంటున్నారు.

🙏**శ్రీమద్రామాయణం**🙏**(CD-9.1)**

🌹Time:29:50🌹

పరియాచకమా మాట పది -గురిలో పొగడినది
పెరపుననుమానంబున వెసనంబున నే కోరి
శరణాగత రక్షక నిను సంతతమును శరణ నగ (ప)
ఒక మునికై ద్రౌపది ద్వారక నిలయా శరణ నగ
*ఒక మాటకు విభీషణుడు ఓర్వలేక శరణనగ*
సకలేశ్వర ప్రహ్లాదుడు జాలిచే శరణనగ
హిత - కరుండై బ్రోచితివే త్యాగరాజుని మాట* (ప)
https://youtu.be/rarpW9qs4ng

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹

ఆనందరామం మహావీరం శ్రీరాఘువం  కరుణాలయం
బహు రమ్యంబైన మధురమైనట్టి సుందర శ్రీరామసారం
ధన్యతనిచ్చే ఘనమైనట్టి దివ్యమై నొప్పెడి పటుచరిత్రం
తేనెలొలుకు తెనుంగున వచించిన తలపుల తైలధారాపాతం
ధర్మసంస్థాపనాయకా ధన్యచరితా సద్గురునాధం
పరమార్ధము నొసగే శ్రీగురుదేవులకు నిత్య జయ మంగళం
పరమానందము నొసగే శ్రీసీతారామాంజనేయులకు నిత్య జయ మంగళం
పరమోత్సాహము నొసగే పరమ భాగవతోత్తములకు నిత్య జయ మంగళం
🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹